క్లుప్తంగా

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



మాట్లాడుతున్న జ్ఞానేశ్వరి

ఎచ్చెర్ల క్యాంపస్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని గ్రామ సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శి ఇనుప జ్ఞానేశ్వరి అన్నారు. ఎచ్చెర్ల మండలంలోని బడివానిపేట గ్రామంలో సర్పంచ్ కారి చిన్న తాతారావు ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, మహిళా సంరక్షణ చట్టాలపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నతనంలోనే పెళ్లి చేయడం వలన మహిళ అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటుందని తెలియజేశారు. అందువలన బాల్య వివాహాలకు స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లలోపు బాలికలతో సఖి సంఘాలు ఏర్పాటు చేయాలని కోరారు. యుక్త వయస్సు అమ్మాయిలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. దిశయాప్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వైభవంగా సత్యసాయి పల్లకీ యాత్ర



పల్లకీ యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

గార: జొన్నలపాడు గ్రామంలో సత్యసాయి జయంతోత్సవాలు సందర్భంగా పల్లకీ యాత్రను సోమవారం వైభవంగా నిర్వహించారు. అరసవల్లి సత్యసాయి మందిరం ఆధ్వర్యంలో ఉత్సవం ఘనంగా జరిగింది. జొన్నలపాడు, జొన్నలపాడు కాలనీల్లో కోలాటం, భజనలు, మంగళవాయిద్యాలు నడుమ పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం మూడు వేల మందికి అన్నదానం చేశారు.


గరిష్ట వేతనం లభించాలి



శిక్షణ ఇస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ఉపాధి హామీ పథకం వేతనదారులకు రోజు వేతనం గరిష్టంగా రూ.272 లభించాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ అదనపు డైరెక్టర్ జి.హరిత అన్నారు. ఎచ్చెర్లలోని జిల్లా సాంకేతిక శిక్షణ కేంద్రంలో ఏపీఓలు, టీఏలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. గ్రామ స్థాయిలో అవసరమైన పనులు గుర్తించాలని, పనులు సకాలంలో పూర్తిచేయాలన్నారు. రోజుకు ఆరు నుంచి ఎనిమిది గంటలు పని చేస్తే వేతనం రూ. 272 లభిస్తుందన్నారు. ప్రస్తుతం జిల్లాలో సరాసరి రోజు వేతనం రూ. 248 వస్తుందన్నారు. రీసోర్స్ పర్సన్లు సుధీర్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తప్పవని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని 38వ డివిజన్ దమ్మలవీధిలో డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకు సోమవారం పరిశీలించారు. దమ్మలవీధిలో రూ. 4 లక్షలతో పనులు చేపట్టారు. స్థానికులతో మాట్లాడుతూ ఇంకేమైనా నిర్మాణాలు చేపట్టాల్సి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం



సాయాన్ని అందజేస్తున్న జనార్దనరావు

శ్రీకాకుళం రూరల్: రాగోలు పంచాయతీ కూటికుప్పలవానిపేట గ్రామానికి చెందిన జర్నలిస్టు కూటికుప్పల కుభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈయన కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టి జనార్దనరావు సోమవారం అందజేశారు.

శివనామ స్మరణ

శ్రీకాకుళం కల్చరల్: కార్తీకమాస తొలి సోమవారం కావడంతో శివాలయాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజాము మూడు గంటల నుంచే భక్తులు నదీస్నానాలు చేసి స్వామిని భక్తితో దర్శించుకున్నారు. అభిషేకాలు, విశేష పూజలు చేశారు. ఈశ్వరుడు అభిషేక ప్రియుడు కావడంతో మహన్యాస పూర్వక అభిషేకాలు, క్షీరాభిషేకాలు పలు ఆలయాలలో నిర్వహించారు. ఉపవాస దీక్షలు చేసినవారు ప్రముఖ శివాలయాలను దర్శించుకున్నారు. జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీకాకుళం నగరంలోని గుడివీధి ఉమారుద్రకోటేశ్వరస్వామి దర్శనానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు భారీగా తరలి వచ్చారు.



శ్రీకాకుళం కల్చరల్: ఉమారుద్ర కోటేశ్వరాలయం గర్భాలయం ముందు భక్తులు



శ్రీకాకుళం కల్చరల్: బలగ ఉత్తరేశ్వరాలయంలో పూజలు



శ్రీకాకుళం కల్చరల్: కొన్నావీధి భీమేశ్వరాలయంలో అభిషేకాలు



శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలోని ఉమాజఠలేశ్వరస్వామి దేవాలయంలోని ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు



శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని కాశీ విశ్వేశ్వరాలయంలో ఆకాశదీపాల బుట్టలు



జి.సిగడాం: జి.సిగడాంలోని శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు

బస్సు యాత్ర విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ఈ నెల 27వ తేదీన ఎచ్చెర్ల నియోజకవర్గం చిలకపాలెంలో నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను వైఎస్సార్‌సీపీ శ్రేణులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ కోరారు. ఎచ్చెర్ల మండలంలోని కుప్పిలి, బడివానిపేట, కొయ్యాం, అజ్జరాం, బుడగుట్లపాలెం, సంతసీతారంపురం, అల్లినగరం, ఫరీదుపేట, చిలకపాలెం తదితర గ్రామ సచివాలయాల్లో సోమవారం స్థానిక నాయకులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల్లోకి ప్రభుత్వ పాలన, ప్రగతి, అభివృద్ధి, సంక్షేమాన్ని తీసుకు వెళ్లేందుకే బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి, జెడ్పీటీసీ సభ్యురాలు బల్లాడ హేమమాలిని రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జేసీఎస్ ఇన్‌చార్జి మూగి శ్రీరాములు, పార్టీ నాయకులు మాడుగుల మురళీధర్‌బాబా, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన



నిరంజన్‌ను అభినందిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు

జి.సిగడాం: ఈ నెల 15, 16, 17 తేదీల్లో నంద్యాలో జరిగిన రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఫెన్సింగ్ (కత్తె సాము) పోటీల్లో మండలంలోని నిద్దాం ఎంపీయూపీ పాఠశాలకు చెందిన కెంబూరి నిరంజన్(17) ప్రతిభ కనబర్చి బ్రాంజ్ మెడల్ దక్కిందని పీడీ గుండ్ర రాహుల్‌కుమార్ సోమవారం తెలిపారు. జిల్లా నుంచి 24 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఐదుగురు మాత్రమే విజయం సాధించారు. విద్యార్థి నిరంజన్‌ను, పీడీని ఎంఈఓలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు, హెచ్‌ఎం భాస్కరరావు, ఉపాధ్యాయులు, పెద్ది గోవిందరావు, గ్రామస్తులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

రణస్థలం: రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు పాతర్లపల్లి హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం వై.వసంతకుమారి తెలిపారు. ఇటీవల విశాఖపట్నం, కర్నూల్‌లో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14, 17 విభాగాల్లో సత్తాచాటారన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను సోమవారం అభినందించారు. పీఈటీ సుశీల, ఉపాధ్యాయులు ఉన్నారు.

వంట పాత్రల పంపిణీ



వంట పాత్రలు పంపిణీ చేస్తున్న సాయికుమార్

రణస్థలం: జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా 108 ప్రభుత్వ పాఠశాలలకు వంట పాత్రలను అందించడం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో పాఠశాలలకు సోమవారం వంట పాత్రలను పంపిణీ చేశారు. చదువే పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన విధంగానే పాఠశాలలకు సకల సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఎంపీడీఓ రమణమూర్తి, ఎంఈఓ త్రినాధరావు, సివిల్ డీటీ హేమసుందర్, ఎంఈఓ-2 బోనెల లావణ్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, రణస్థలం ఎఫ్‌ఎస్‌సీఎస్ అధ్యక్షుడు కిల్లారి రమణ, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, నాయకులు పచ్చిగుళ్ల సాయిరాం, పాశపు ముకుంద పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం. ఆయన పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువయ్యాయి. రానున్న ఎన్నికల్లో కూడా మద్దతుగా నిలవాలని ప్రజాప్రతినిధులు కోరారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధిని తెలియజేసే డిస్‌ప్లే బోర్డులను అధికారులతో కలిసి నాయకులు ఆవిష్కరించారు.



గార: అంపోలులో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గొండు రఘురామ్



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): గుజరాతీపేట సచివాలయం- 2 పరిధిలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నగర విభాగం-1 నాయకుడు చౌదరి సతీష్



రణస్థలం: కోష్టలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పిన్నింటి సాయికుమార్



శ్రీకాకుళం రూరల్: అలికాం గ్రామంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య



జి.సిగడాం: సీతంపేటలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం జీడీసీ మెన్ కాలేజ్‌లో బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ, ఇందువదన, హరిత తదితరులు



శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ప్రసంశాపత్రాలు అందజేస్తున్న డాక్టర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ శివశంకర్



శ్రీకాకుళం న్యూకాలనీ: కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో విజేతలతో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువర్ణ, ప్రిన్సిపాల్ వేణుగోపాల్

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని పలు విద్యా సంస్థల్లో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. వారం రోజులపాటు వివిధ పోటీలను నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ విభాగం హెచ్‌వోడీ మొదలవలస ఇందువదన ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన సముద్రాల వంటివన్నారు. కార్యక్రమలో డాక్టర్ ఆర్.హరిత, సత్యన్నారాయణ, పీవీ రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అక్కడి అధికారులు, ప్రిన్సిపాళ్లు బహుమతులు అందజేశారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

గార: గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. సోమవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం మండల శాఖా గ్రంథాలయంలో జరిగింది. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, ఎం.కృష్ణమూర్తి, హెచ్‌ఎం తిరుపతమ్మ, బి. కృష్ణారావు, కుమార్ స్వామి. లైబ్రేరియన్ ఎన్. రామకృష్ణ, చింతల సూర్యానారాయణ పాల్గొన్నారు.



గార: బహుమతులతో గెలుపొందిన విద్యార్థులు



శ్రీకాకుళం అర్బన్: బలగ గ్రంథాలయంలో మాట్లాడుతున్న ఎంవీ పద్మావతి, పక్కనే డీఈవో వెంకటేశ్వరరావు



జి.సిగడాం: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: బలగ గ్రంథాలయంలో నిర్వహించిన వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎంవీ పద్మావతి పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. లైబ్రేరియన్ పి.ఉగ్రసేను, సహాయకురాలు కె.అనిత ఉన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఈ నెల 14వ తేదీ నుంచి ఎచ్చెర్ల, ధర్మవరం గ్రంథాలయాల్లో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. గ్రంథాలయ అధికారి మలిపెద్ది చంద్రశేఖర్‌కు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉత్తమ గ్రంథ పాలకుడిగా సన్మానం చేశారు. ఎచ్చెర్ల గ్రంథాలయంలో విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలు, పుస్తకాల ప్రాధాన్యతపై గ్రంథాలయ అధికారి నీలమ్మ వివరించారు.

ఎచ్చెర్ల, లావేరు: లావేరు మండలం మురపాక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం ప్రభాకర్, గ్రంథాలయ అధికారి తలే రాంబాబు తదితరులు పాల్గొన్నారు. లావేరు గ్రంథాలయంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి మురపాక శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జి.సిగడాం: స్థానిక శాఖాగ్రంథాలయంలో విద్యార్థులకు బహుమతులు అందించారు. స్థానిక సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ ఎంపీటీసీ సభ్యురాలు కీర్తి తవుడమ్మ, వీఆర్‌ఓ భూపతి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల: బహుమతులు అందజేస్తున్న నీలమ్మ



లావేరు: మురపాకలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కోటేశ్వరుడిని దర్శించుకున్న స్పీకర్ దంపతులు

శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలోని ఉమారుద్రకోటేశ్వరస్వామిని కార్తీక సోమవారం సందర్భంగా స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ఈవో రాధాకృష్ణ, అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో మహాదాశీర్వచనం చేసి ప్రసాదాన్ని అందజేశారు.

రూ.99,310 ఆదాయం

ఉమారుద్రకోటేశ్వరస్వామి ఆలయానికి సోమవారం సందర్భంగా టిక్కెట్ల కొనుగోలు ద్వారా రూ.99,310 ఆదాయం వచ్చిందని ఈవో రాధాకృష్ణ తెలిపారు. రూ.50 శీఘ్రదర్శనం టిక్కెట్లు 849 ద్వారా రూ. 42,450, రూ.20లు ప్రత్యేక దర్శనం టిక్కెట్లు 2,823 ద్వారా రూ.56,460, రూ.200 రుద్రాభిషేకం టిక్కెట్ల ద్వారా రూ.400 వచ్చిందని తెలిపారు. గత ఏడాది మొదటి సోమవారం రోజున రూ1,15,020 ఆదాయం వచ్చిందన్నారు.



తమ్మినేని దంపతులకు ప్రసాదాన్ని అందజేస్తున్న ఈవో రాధాకృష్ణ

ఉత్తమ గ్రంథ పాలకులుగా ఉగ్రసేన

శ్రీకాకుళం అర్బన్: ఉత్తమ గ్రంథ పాలకులుగా బలగ గ్రంథాలయ అధికారి పి.ఉగ్రసేన ఎంపికైయ్యారు. ఈ విషయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు తెలిపారు. గ్రంథాలయ ముగింపు వారోత్సవాల సందర్భంగా సోమవారం శ్రీకాకుళంలోని జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ఉగ్రసేనను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువ్వారి సువర్ణ మాట్లాడుతూ.. ఉగ్రసేన బలగ గ్రంథాలయంలో అనేక కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు వినూత్న, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారన్నారు.



ఉగ్రసేనను అభినందిస్తున్న సువర్ణ, కుమార్‌రాజు

సంక్షిప్తంగా...

బస్సులకు సాయి సూక్తుల స్టిక్కర్లు



బస్సులకు స్టిక్కర్లు అంటిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా యూత్ విభాగం ఆధ్వర్యంలో సత్యసాయిబాబా 98వ జన్మదిన వేడుకలలో భాగంగా సోమవారం బాబా దివ్య సూక్తుల తోకూడిన స్టిక్కర్లు బస్సులకు, ఆటోలకు అంటించారు. అలాగే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కోఆర్డినేటర్ ఎ.శివకుమార్, పెద్దమందిరం యూత్ కోఆర్డినేటర్ పి.షన్ముఖరావు, సమితి కన్వీనర్ కంబ మురళీకృష్ణ పాల్గొన్నారు. అలాగే న్యూకాలనీ చిన్నపుట్టపర్తి మందిరం ఆధ్వర్యంలో 108 మొక్కలను పంపిణీ చేశారు.

బాధితుడిని ఆదుకోవాలి

ఎచ్చెర్ల క్యాంపస్: విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో బడివానిపేట పంచాయతీ గిన్నివానిపేటకు చెందిన మైలపల్లి పాపారావు బోటు దగ్ధమైంది. బాధితుడిని జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు కోరాడ నర్సింగరావు సోమవారం పరామర్శించారు. ప్రభుత్వం, అధికారులు దృష్టికి ఈ సమస్య తీసుకువెళ్లి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానన్నారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ తాతారావు, ఫిష్ ఆంధ్ర అధ్యక్షుడు బడి అప్పన్న ఉన్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

శ్రీకాకుళం క్రైమ్: యువతి అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై కె.లక్ష్మి సోమవారం తెలిపారు. టెక్కలి మండలం రావివలసకు చెందిన యువతి రిమ్స్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు పూర్తి చేసింది. మరికొంతమందితో కలిసి బలగ కుమ్మర వీధిలో గదిని అద్దెకు తీసుకుని ఉండేవారు. అయితే వారిలో గొడవలు రావడంతో మరొకరితో కలిసి వేరే గదికి వెళ్లిపోయింది. ఈ క్రమంలోనే ఈనెల 17వ తేదీన కుమార్తెకు తల్లి ఫోన్ చేయగా స్విచ్ఛాప్ వచ్చింది. యువతితో కలిసి ఉంటున్న వారికి ఫోన్ చేయగా ఇంటికే వస్తున్నట్టు చెప్పి వెళ్లిపోయిందని తెలిపారు. అయితే ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించినట్టు ఎస్సై చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.